క్లుప్తంగా

నేడు మంత్రి ధర్మాన నామినేషన్

శ్రీకాకుళం రూరల్: శ్రీకాకుళం నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి బుధవారం నామినేషన్ వేస్తున్న సందర్భంగా ప్రతి కార్యకర్త, నాయకుడు, వైఎస్సార్ సీపీ అభిమాని తరలిరావాలని మంత్రి ధర్మాన ప్రసాదరావు మంగళవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఉదయం 8.30 గంటలకు పెదపాడులోని అప్పన్నమ్మ తల్లి దర్శనం, అక్కడి నుంచి 80 ఫీట్ రోడ్డుకు చేరుకుని, పార్టీ శ్రేణులతో కలిసి ఊరేగింపుగా కలెక్టరేట్ వరకు ఊరేగింపుగా వెళ్తామని చెప్పారు. అనంతరం నామినేషన్ వేస్తానని తెలిపారు.

కిరణ్ నామినేషన్‌కు తరలిరండి



మాట్లాడుతున్న గొర్లె పరిమళ

జి.సిగడాం: ఎచ్చెర్ల ఎమ్మెల్యే అభ్యర్థి గొర్లె కిరణ్‌కుమార్ ఈ నెల 24న నామినేషన్ వేస్తున్న సందర్భంగా ప్రజలు, కార్యకర్తలు, నాయకులు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని రణస్థలం మాజీ ఎంపీపీ గొర్లె పరిమళ కోరారు. మంగళవారం స్థానిక కార్యకర్తలతో ఆమె మాట్లాడుతూ 2019 కంటే అత్యధిక మెజార్టీతో కిరణ్ కుమార్‌ను గెలిపించి జగనన్నకు కానుకగా ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ మీసాల సత్యవతి, మండల మహిళా కన్వీనర్లు కంది రమాదేవి, గురాన మానస, పిన్నింటి కుమారి, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు వాన ప్రమీల పాల్గొన్నారు.

రక్తదానం అభినందనీయం



రక్తదానం చేస్తున్న ట్రస్టు సభ్యులు

శ్రీకాకుళం కల్చరల్: ధర్మశాస్త్ర సన్నిధానం ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగళవారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ట్రస్టు అధ్యక్ష ఉపాధ్యక్షులు బరాటం సంతోష్, పాలకొండ ప్రశాంత్‌లు మాట్లాడుతూ రక్తం కొరత ఎక్కువగా ఉన్న కారణంగా రక్తదానం చేసేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. విజయశ్రీ బ్లడ్ బ్యాంకు డైరెక్టర్ శ్రవణ్ కోరిన మేరకు ట్రస్టు సభ్యులు గురునాథ్, గోవింద్‌లు ముందుకు వచ్చి రక్తదానం చేశారు. ట్రస్టు ఆధ్వర్యంలో ఆగస్టు 11న మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో అంధవరపు సంతోష్, నాగేశ్వరరావు, మణి పాల్గొన్నారు.

ప్రభుత్వ బడుల్లోనే ఉత్తమ విద్య



బడిబాట నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు

ఎచ్చెర్ల: ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తమ విద్య అందుతుందని, పిల్లలను సర్కారు బడుల్లోనే చేర్పించాలని ఉపాధ్యాయులు కోరారు. ఈ మేరకు మంగళవారం బుడుమూరు ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు గ్రామంలో బడిబాట నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. పదో తరగతిలో ప్రైవేటుకు దీటుగా ఫలితాలు సాధించామని చెప్పారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎస్.కె.ప్రసాదరావు, పి.గోవిందరావు, కె.వెంకటరావు, ఎస్.రమేష్‌బాబు, ఎస్.చంద్రశేఖర్ పాల్గొన్నారు.

ఆనందపురంలో వైద్య శిబిరం

జి.సిగడాం: మండలంలోని ఆనందపురంలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. జి.సిగడాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి బి.యశ్వంత్ రోగులకు తనిఖీలు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ చిత్తిరి మంజు, సూపర్‌వైజర్ భాస్కరరావు, హెల్త్ అసిస్టెంట్ పేడాడ సత్తిరాజు, ఏఎన్ఎం నాగమణి, ఎంఎల్‌హెచ్‌పీ రమాదేవి, ఆశా కార్యకర్తలు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

యువకుడు అనుమానాస్పద మృతి

మత్రిపాలెం: ఓ యువకుడు అనుమానాస్పదంగా మృతి చెందిన ఘటన విశాఖ కంచరపాలెం ఐదో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాలిలా.. శ్రీకాకుళం జిల్లాకు చెందిన జి.నవీన్‌సాయిరాజ్(23) నాలుగేళ్ల నర్సింగ్ కోర్సు పూర్తి చేసి విశాఖలో జాబ్ ట్రెనింగ్‌లో ఉన్నాడు. ఈ క్రమంలో మురళీనగర్ ఎన్‌జీజీవోస్ కాలనీలో ఉంటున్న తన మేనమామ ఇంటికి ఆరోగ్యం బాగాలేదని సోమవారం మధ్యాహ్నం వెళ్లాడు. అందరితో బాగానే ఉన్నాడు. రాత్రి భోజనం చేయమని వారు పిలవగా.. కడుపు నొప్పిగా ఉంది, కాసేపు ఆగి తింటానని చెప్పాడు. అలా రాత్రి 11.30 గంటల వరకు వారితో మాట్లాడుతూ గడిపాడు. ఆ తరువాత వారంతా నిద్రపోయారు. మంగళవారం ఉదయం 6 గంటల సమయంలో నిద్ర లేచి చూసేసరికి నవీన్ స్పృహ కోల్పోయి ఉండటాన్ని బంధువులు గమనించారు. వెంటనే రామ్‌నగర్ కేర్ ఆస్పత్రికి తీసుకెళ్లి అతడి తల్లిదండ్రులకు సమాచారం అందించారు. యువకుడు చికిత్స పొందుతూ ఉదయం 6.45 గంటలకు మృతిచెందాడు. యువకుడి మృతికి గల కారణాలపై పోలీసులు ఆరా తీస్తున్నారు.

జననేతకు ఘన స్వాగతం



బస్సు యాత్రలో అభిమానుల కేరింతలు



జగన్‌కు జైకొడుతూ అభిమానుల ఆనందం

ఎచ్చెర్ల క్యాంపస్, రణస్థలం, ఎచ్చెర్ల, జి.సిగడాం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మేమంతా సిద్ధం బస్సు యాత్ర జిల్లాలోకి ప్రవేశించింది. విజయనగరం జిల్లా చెల్లూరులో మంగళవారం సిద్ధం సభ నిర్వహించిన అనంతరం ఆయన అక్కడి నుంచి బస్సులో జిల్లాలోకి ప్రవేశించారు. అక్కడి సభలోనే ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్‌ను పరిచయం చేశారు. అనంతరం ఎమ్మెల్యే అభ్యర్థి కిరణ్‌కుమార్, విజయనగరం ఎంపీ బెల్లాన చంద్రశేఖర్‌తో కలిసి బస్సులో ఎచ్చెర్ల నియోజక వర్గంలో అడుగు పెట్టారు. పైడిభీమవరం నుంచి ఎస్పీ జీఆర్ రాధిక ఆధ్వర్యంలోని పోలీసులు భద్రత ఏర్పాట్లు పర్యవేక్షించారు. రణస్థలం మండల కేంద్రంలో రామతీర్థాలు కూడలి వద్ద ముఖ్యమంత్రికి పార్టీ శ్రేణులు అపురూప రీతిలో స్వాగతం పలికాయి. ఎచ్చెర్ల నియోజక వర్గంలోని ఎచ్చెర్ల, లావేరు, రణస్థలం, జి.సిగడాం మండలాల నుంచి ప్రజలు అధిక సంఖ్యలో చేరుకున్నారు. రామతీర్థాలు కూడలి నుంచి జాతీయ రహదారి పొడవునా సీఎం బస్సుపై నుంచి అభివాదం చేస్తూ ముందుకు కదిలారు. ఈ సందర్భంగా అభిమానులు డప్పులు, బాణసంచాతో సందడి చేశారు. దీంతో జాతీయ రహదారి మొత్తం జనసంద్రంగా మారింది. యువత బైక్‌లపై గ్రామాల నుంచి ర్యాలీగా వచ్చారు. పోలీసులు ట్రాఫిక్ సమస్య లేకుండా, భద్రత ఏర్పాట్లు పర్యవేక్షించారు. రణస్థలం నుంచి ముఖ్యమంత్రి కాన్వాయ్ అరిణాంఅక్కివలస గ్రామంలోని లేఅవుట్‌కు చేరుకుంది. బుడుమూరు కూడలి,



అరిణాంఅక్కివలస కూడళ్లలో సైతం బస్సుపై నుంచి ప్రజలకు అభివాదం తెలియజేశారు. సీఎం రాత్రి అరిణాంఅక్కివలసలో బస చేశారు. బుధవారం ఉదయం శ్రీకాకుళం మీదుగా మేమంతా సిద్ధం బస్సుయాత్ర కొనసాగనుంది.



జగనన్నను చూసిన ఆనందంలో బాణసంచా కాల్చుతూ సంబరాలు చేసుకుంటున్న అభిమానులు

ధర్మాన నాయకత్వంలోనే పనిచేస్తాం

- వైఎస్సార్‌సీపీలోకి చేరిన గార మండల నాయకులు

శ్రీకాకుళం రూరల్: మంత్రి ధర్మాన ప్రసాదరావు నాయకత్వాన్ని బలపరుస్తూ పెదపాడులోని క్యాంపు కార్యాలయంలో మంగళవారం గార మండలానికి చెందిన కీలక టీడీపీ నాయకులు వైఎస్సార్‌కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. వీరందరికీ మంత్రి ధర్మాన కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అందరూ కలిసికట్టుగా పనిచేసి వైఎస్సార్ సీపీ విజయానికి కృషి చేయాలని మంత్రి ధర్మాన పిలుపు నిచ్చారు. ఇంతవరకూ టీడీపీలో కీలక నాయకులుగా వ్యవహరించిన మాజీ ఎంపీపీ పుల్లటి నాగేశ్వరరావు, మండల టీడీపీ అధ్యక్షుడు జల్లు రాజీవ్‌తో పాటు జల్లు వెంకటరమణమూర్తి, కొంక్యాన గోపాల్, కొర్ని అప్పలనాయుడు, కొర్ని రామయ్య, దివాకర్, ఆరంగి గోవిందరావు, ముద్దాడ రమేష్, కొంక్యాన సంతోష్, ఆరంగి మోహన్, జల్లు రమణమూర్తి, జల్లు గిరిబాబు, చిన్నారావు, కుప్పిలి అమ్మారావు, కుమ్మరి మహేష్, పుల్లటి శనిభూషణరావు, పూడి మురళీ, రమణ, వేణు, ముంజేటి రామారావు, ముంజేటి సంతోష్‌తో పాటు బందరువానిపేటకు చెందిన మైలపల్లి దాలయ్య, కె.లక్ష్మయ్య, దుమ్మ పోలయ్య, గనగళ్ల సూరిబాబు, పి.అప్పారావు, పుక్కళ్ళ మల్లేశ్వరరావు, గనగల్ల మల్లేశ్వరరావు, వాసుపల్లి లక్ష్మణ, పుక్కల్ల పోలీసు, మైలపల్లి ఆదినారాయణ, బర్రి మల్లేశ్వరరావు, మైలపల్లి పోలారావు, మైలపల్లి లక్ష్మణమూర్తి, బర్రి ఈశ్వరరావు, సతీష్, బర్రి అప్పారావు, చోపడిపల్లి రమణమూర్తి, చోడిపల్లి రామారావు తదితరులు వైఎస్సార్ సీపీలో చేరారు.



మంత్రి ధర్మాన ప్రసాదరావు సమక్షంలో పార్టీలో చేరిన టీడీపీ గార మండల అధ్యక్షుడు జల్లు రాజీవ్

వైఎస్సార్ సీపీలో చేరిన పెద్దపాడు గ్రామస్తులు



వైఎస్సార్ సీపీలో చేరిన పెదపాడు గ్రామస్తులు

శ్రీకాకుళం రూరల్: పెద్దపాడుకు చెందిన కలగ గణేష్, వాన అప్పలరాజు, వాన నాగు, వాన శ్రీరాములు, వాన మహేష్, వాన అప్పారావు, నీలాపు రామయ్య, ఎచ్చెర్ల మల్లేసు, చెట్టి విష్ణు, తంగి అసిరినాయుడుతోపాటు 60 కుటుంబాల వారు మంత్రి ధర్మాన ప్రసాదరావు సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ నర్తు రామారావు, కార్పొరేషన్ చైర్మన్ మామిడి శ్రీకాంత్, సీనియర్ నాయకులు మార్పు ధర్మారావు, డీసీఎంఎస్ చైర్మన్ గొండు కృష్ణ, ఎంపీ గొండు రఘురామ్, మూకళ్ల తాతబాబు, పీస గోపి, ముంజేటి కృష్ణమూర్తి, అల్లు లక్ష్మీనారాయణ, వైఎస్సార్ సీపీ నేతలు బాగు దశరథ, నక్క దేవానంద్, తంగి అప్పన్నస్వామి, జగదీష్, కె.రాజారావు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీలోకి భారీగా చేరికలు



టీడీపీ కార్యకర్తలను వైఎస్సార్ సీపీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

రణస్థలం: మండలంలోని అల్లివలసలో 35, పాతర్లపల్లి 24 టీడీపీ కుటుంబాల వారు మంగళవారం వైఎస్సార్‌సీపీలో చేరారు. మండల కేంద్రం రణస్థలంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే అభ్యర్థి కిరణ్‌కుమార్ వీరందరికీ పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో మూగి శ్యామయ్య, దుమ్ము కాముడు, సత్తిపిల్ల, గురువులు, పోలీసు, మూగి అమ్మోరు, యర్రయ్య, కోమర పైడిరాజు, గొర్లె శంకరరావు, చిత్రి ఈశ్వరరావు, కరిమజ్జి రామచంద్రరావు, మీసాల అప్పలనాయుడు తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో ఎచ్చెర్ల ప్రత్యేక పరిశీలకుడు అంధవరపు సూరిబాబు, జెడ్పీటీసీ సభ్యుడు టొంపల సీతారాం, మాజీ జెడ్పీటీసీ గొర్లె రాజగోపాల్, పాతర్లపల్లి సర్పంచ్ గొర్లె రాధాకృష్ణ, నాయకులు పండోడు, సోమయ్య, పిన్నింటి శ్రీచరణ్, గొర్లె సీతారాం తదితరులు పాల్గొన్నారు.

ప్రతి గ్రామంలో మెజారిటీ రావాలి



కుప్పిలిలో స్థానిక నాయకులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్

ఎచ్చెర్ల క్యాంపస్: ఎచ్చెర్ల నియోజకవర్గంలో వంద గ్రామ సచివాలయాల్లో వైఎస్సార్ సీపీ మెజారిటీ లక్ష్యంగా కృషి చేయాలని ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. కుప్పిలిలో మంగళవారం స్థానిక నాయకులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చాక 99 శాతం హామీలు నెరవేర్చినట్లు చెప్పారు. గ్రామాల స్వరూపం పూర్తి మారిందన్నారు. ప్రభుత్వ కార్యాలయాలు భవనాలు, సిమెంట్ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం జరిగిందని చెప్పారు. ప్రతిపక్ష పార్టీలు విమర్శలు తిప్పి కొట్టి ప్రజలకు జరిగిన మేలు ప్రతి ఇంటికీ వెళ్లి వివరించాలని సూచించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉమెన్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్‌పర్సన్, జెడ్పీటీసీ సభ్యురాలు బల్లాడ హేమమాలినీరెడ్డి, పీఏసీఎస్ అధ్యక్షుడు సనపల నారాయణరావు, నాయకులు బల్లాడ జనార్దన రెడ్డి, జరుగుళ్ల శంకరరావు, కేవీవీ సత్యనారాయణ, కుప్పిలి సర్పంచ్ బల్లాడ ఇందుమతి, నాయకులు వెంకట అప్పారావురెడ్డి, నాగిరెడ్డి పాల్గొన్నారు.

అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు



గార: ఉపాధి వేతనదారులతో మాట్లాడుతున్న ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు

గార: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందాయని పార్టీ యువనేత ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు అన్నారు. మంగళవారం రామచంద్రాపురం, జొన్నలపాడు, అంబటివానిపేట, శిమ్మపేట గ్రామాల ఉపాధి హామీ పథకం వేతనదారులతో ఆయన మాట్లాడారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి, మంత్రి ధర్మాన ప్రసాదరావుల హయాంలో రామచంద్రాపురం పంచాయతీలో వివిధ పథకాల ద్వారా రూ.24 కోట్లు లబ్ధిదారుల ఖాతాలో జమయ్యాయని వివరించారు. టీడీపీ హయాంలో జన్మభూమి కమిటీల పేరిట దోచుకున్నారని, వారి మాటలను నమ్మవద్దని కోరారు. వైఎస్సార్ సీపీకే పట్టం కట్టాలన్నారు. కార్యక్రమంలో పార్టీ కన్వీనర్ పీస గోపి, సర్పంచ్ గొలివి వెంకటరమణమూర్తి, అంబటి అంబిక, శీర సత్యం, అంబటి చినబాబు, శీర ప్రభాకరరావు, గొలివి కొండలరావు, శిమ్మ ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

– శ్రీకాకుళం రూరల్: మంత్రి ధర్మాన ప్రసాదరావును గెలిపించడమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు సమష్టిగా పనిచేయాలని వైఎస్సార్ సీపీ యువ నాయకుడు ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు పిలుపునిచ్చారు. మండల పరిధిలోని బైరివానిపేటలో ఉపాధి వేతనదారులతో మంగళవారం మమేకమయ్యారు. బుధవారం మంత్రి ధర్మాన ప్రసాదరావు నామినేషన్ వేయనున్నారని, అందరూ హాజరు కావాలని కోరారు. టీడీపీ నేతలకు ఓటుతోనే బుద్ధి చెప్పాలన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.



బైరివానిపేటలో ఉపాధి వేతనదారులతో మాట్లాడుతున్న రామ్‌మనోహర్‌నాయుడు

ఆకట్టుకున్న ఆస్థాన దర్బార్

శ్రీకాకుళం కల్చరల్: పట్టణంలోని కోదండ రామాలయంలో జరుగుతున్న సీతారాముల కల్యాణోత్సవాలలో భాగంగా దేవదాయశాఖ, ఉపనిషన్మందిరం సంయుక్తంగా మంగళవారం నిర్వహించిన శ్రీరామదర్బార్ ఆకట్టుకుంది. కవి పండితుల కవితా గానాలతో అలరించింది. సీతారామ లక్ష్మణ సమేత ఆంజనేయస్వామి ఉత్సవమూర్తులతో దర్బారును ఏర్పాటు చేశారు. ముందుగా నిష్టల నర్సింహమూర్తి రఘువీర గద్య గానంతో ప్రారంభించగా, మండుల మోహనరావు, మంగిపూడి శ్రీనివాసరావు, పులంఖడం శ్రీనివాసరావు, నిక్కు అప్పన్న, పైడి హరనాధరావు, సాయి ప్రసాద్, ఆర్.ప్రసాదరావు, వి.నాగేంద్ర, ఎస్.నారాయణమూర్తి, మండ శ్రీధర్, పి.శాంతమ్మ, పద్మావతి, జగదాంబ, సరస్వతి తదితరులు శ్రీరాముడిపై చక్కని పద్యాలు, గీతాలను ఆలపించారు. మందిరం ప్రతినిధులు పండిత సత్కారం చేశారు. కార్యక్రమంలో సభ్యులు ఎన్ఎస్ఎన్ స్వామి, బి.కోమలరావు, కామేశ్వరరావు, బాబూరావు, విశ్వేశ్వరరావు, గోవిందరావు, కల్యాణి, అరుణ తదితరులు పాల్గొన్నారు.



రఘువీర గద్యం ఆలపిస్తున్న నర్సింహమూర్తి

టీడీపీ తరఫున రేషన్ డీలర్ల ప్రచారంపై ఫిర్యాదు

ఎచ్చెర్ల క్యాంపస్: కుప్పిలి గ్రామానికి చెందిన రేషన్ డిపో డీలర్లు గుజ్జు అరుణ, బల్లాడ గోపాలరెడ్డి టీడీపీ ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్నారని స్థానికులు ఫొటోలతో కూడిన ఆధారాలతో రిటర్నింగ్ అధికారికి మంగళవారం ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఎంపీడీవో రమాదేవి విచారణ నిర్వహించి, వారి నుంచి వివరణ కోరారు. వివరణ స్వీకరించిన తర్వాత తదుపరి చర్యలు తీసుకుంటామని చెప్పారు.

ప్రొఫెసర్ కొండలరావు ప్రతిభ



తాతా కొండలరావు

ఎచ్చెర్ల క్యాంపస్: విశ్రాంత డిగ్రీ కళాశాల అధ్యాపకుడు, శ్రీశివానీ ఇంజినీరింగ్ కళాశాల కెమిస్ట్రీ ప్రొఫెసర్ డాక్టర్ తాతా కొండలరావు పరిశోధన పత్రం 'నానో టెక్నాలజీ' అమెరికాకు చెందిన జర్నల్ నానో లైఫ్‌లో మంగళవారం ప్రచురితమైంది. కొండలరావు కొంతకాలంగా నానోటెక్నాలజీపై విస్తృత ప్రచారం చేస్తున్నారు. అనేక విశ్వవిద్యాలయాల్లో పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్ ఇచ్చారు. హరిత పద్ధతి ద్వారా నానో టైటానిజం డయాక్సైడ్‌ను తయారు చేసి వైద్య, రవాణా రంగాల్లో ఉపయోగించవచ్చునని, ఈ అంశంపై పరిశోధన చేస్తున్నట్లు కొండలరావు వివరించారు.

భక్తిశ్రద్ధలతో శివయ్య పండగ



గార: అంపోలు గ్రామదేవత అసిరితల్లి పండగ(శివయ్య) మంగళవారం భక్తిశ్రద్ధలతో జరుపుకొన్నారు. ప్రతి ఇంటి నుంచి ఘటాలతో బయలుదేరి తిరువీధి నిర్వహించారు. అనంతరం ఆలయం వద్దకు చేరుకొని అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ అనువంశిక ధర్మకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

గోవిందనగర్‌కాలనీలో అన్నదానం

శ్రీకాకుళం కల్చరల్: గోవిందనగర్ కాలనీలో రాజరాజేశ్వరి అమ్మవారి ఆలయం వద్ద మంగళవారం పౌర్ణమి సందర్భంగా అన్నదానం నిర్వహించారు. ఆలయ ధర్మకర్తలు మొదలవలస ఉషారాణి, జగన్మోహనరావు దంపతుల పర్యవేక్షణలో అర్చకులు చరణ్‌శంకర్‌శర్మ అమ్మవారికి పూజలు చేసి ప్రత్యేకంగా అలంకరించారు.

ఘనంగా సీతారాముల పట్టాభిషేకం



స్వామివారి కల్యాణ వేడుక

శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని కోదండరామాలయంలో పౌర్ణమి సందర్భంగా సీతారామచంద్రుల కల్యాణం, పట్టాభిషేక మహోత్సవాలు మంగళవారం ఘనంగా జరిగాయి. భక్తుల సమక్షంలో సీతారామ లక్ష్మణ సమేత ఆంజనేయస్వామి ఉత్సవమూర్తులను వేదికపై ఉంచి సంప్రదాయబద్ధంగా కల్యాణం నిర్వహించారు. అనంతరం వెండి పాదుకలను ఉంచి పాదుకా పట్టాభిషేకం చేశారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అభినందనలు



విద్యార్థులను అభినందిస్తున్న జగన్మోహనరావు

శ్రీకాకుళం న్యూకాలనీ: పీఎన్ కాలనీలోని న్యూ సెంట్రల్ స్కూల్లో 10వ తరగతి పరీక్ష ఫలితాలల్లో సత్తా చాటిన విద్యార్థులను పాఠశాల వ్యవస్థాపకులు పి.జగన్మోహనరావు, విశ్రాంత డీఈఓ బలివాడ మల్లేశ్వరరావు, మేనేజింగ్ డైరెక్టర్ రమాకుమారి, డైరెక్టర్లు పి.శ్రీకాంత్, పిశ్రీదేవి మంగళవారం అభినందించారు. 593 మార్కులు సాధించిన హేమచరణ్, ప్రతిభ కనబరిచిన సాత్విక, అనన్య, రుచిత, సాత్విక్, నందకిషోర్, ప్రేమ్, సూర్యచంద్రలను అభినందించి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కోఆర్డినేటర్లు వైవీఎస్ఎన్ మూర్తి, సరోజిని, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

గార: మాజీ వైస్ ఎంపీపీ, దివంగత నాయకుడు బరాటం రామశేషు కుమార్తె బరాటం హాసిని పదో తరగతి ఫలితాల్లో 592 మార్కులు సాధించడంతో డీసీఎంఎస్ చైర్మన్ గొండు కృష్ణమూర్తి, ఎంపీపీ గొండు రఘురామ్, జెడ్పీటీసీ మార్పు సుజాతమ్మ అభినందించారు.

ఎమ్మెల్యే పరామర్శ

ఎచ్చెర్ల క్యాంపస్: కుప్పిలి గ్రామంలో వైఎస్సార్ సీపీ కార్యకర్త బల్లాడ కృష్ణారెడ్డి కుమారుడు గిరి కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఈయన కుటుంబాన్ని మంగళవారం ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ పరామర్శించి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు.